పెండింగ్ బియ్యం త్వరగా డెలివరీ చేయాలి : అదనపు కలెక్టర్

మెదక్ అర్బన్, అక్టోబర్7 ప్రభాతవార్త: పెండింగ్ బియ్యం త్వరగా డెలివరీ చేయాలని మిల్లర్లకు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ బబియ్యం డెలివరీ ఆలస్యంపై కారణాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లకు ఇదే చివరి అవకాశం అని, బియ్యం డెలివరీ గడువు నవంబర్ 30తో ముగుస్తుందని తెలిపారు. రోజుకు మెదక్ జిల్లా నుంచి ఎఫ్‌సీఐకి సుమారుగా 60 ఏసీకేల బియ్యం, సివిల్ సప్లైకి 70 ఏసీకేల బియ్యం పూర్తి చేస్తేనే టార్గెట్ పూర్తవుతుందని, లేకపోతే మిల్లర్లు డిఫాల్ట్‌గా మిగిలిపోతారని హెచ్చరించారు. ఒకవేళ మిల్లర్లు డిఫాల్ట్‌గా మిగిలితే 125 శాతం డబ్బులు మిల్లర్ల నుండి రికవరీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరికృష్ణ, రైస్ మిల్లర్ల అధ్యక్షులు చంద్రపాల్, ఏరియా అధ్యక్షులు, జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు, సీవిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

కల్లు విక్రయాలు నిలిపివేయాలంటూ గ్రామస్థుల ఆందోళన

శివ్వంపేట, అక్టోబర్7 ప్రభాతవార్త: శివ్వంపేట మండల కేంద్రంలో కల్తీ కల్లు విక్రయాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల నుండి స్థానిక ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఇక్కడ ఎలాంటి ఈత చెట్ల ద్వారా కల్లు సేకరించకుండా కృత్రిమంగా కల్తీ కల్లు తయారు చేసి వ్యాపారులు విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు శనివారం విలేకరులతో మాట్లాడుతూ అంటున్నారు. నిషేధిత మందులతో కల్లు తయారు చేసి అమ్మకాలు చేస్తున్నవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, శివ్వంపేట మండల కేంద్రంలో కల్లు విక్రయాలు జరపకూడదని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కల్లు విక్రయాలు చేస్తున్న వారిపై గ్రామస్థులందరం కలిసి సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఈ నెల 1వ తేదీ నుండి 10 రూపాయలు ఉన్న కల్లు సీసీ ధర 15 రూపాయలకు పెంచి విక్రయాలు చేస్తుండటంతో అందరం కలిసి ఆర్డాలు చేస్తుండటంతో దీనిని జీర్ణించుకోలేని కల్లు వ్యాపారులు గ్రామస్థులను బూత్ మాటలు తిడుతూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. అందుకు నిరసనగా కల్లు విక్రయాలు జరపకుండా చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తున్నట్లు స్థానికులు అంటున్నారు.

సంగారెడ్డిలో బరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిజిపి అంజనీకుమార్ (చిత్రంలో అదనపు డిజిపి, కలెక్టర్, ఎస్పీ)

మహిళల భద్రత కొరకే బరోసా కేంద్రం
డిజిపి అంజనీకుమార్

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త: హింసకు గురైన మహిళలు, బాలికలకు సమగ్ర మద్దతు, సహాయాన్ని అందించేం దుకు రాష్ట్ర రాష్ట్ర పోలీసు శాఖ బరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేం ద్రమైన సంగారెడ్డిలో అరబిందో ఫార్మ ఫౌండేషన్ మద్దతుతో 7వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2.45కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బరోసా కేంద్రాన్ని అదనపు డిజిపి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ యం రమణకుమార్‌లతో కలిసి డిజిపి బరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరబిందో ఫార్మ ఫౌండేషన్ డైరెక్టర్, అరబిందో ఫార్మ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ కె నిత్యానంద్‌రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డిలో బరోసా కేంద్రం ఏర్పాటు చేయడం మహిళలకు శుభపరిణామమన్నారు. బరోసా కేంద్రం ద్వార మహిళలకు, పిల్లలకు ఆశాజ్యోతిగా ఉపయోగపడుతుందన్నారు. 2016లో స్థాపించిన భరసా కేంద్రంతో మహిళలకు, పిల్లలకు సమగ్ర మద్దతు, సహాయం అందించమే లక్ష్యంగా స్థాపించారని గుర్తు చేశారు. వైద్య, చట్టపరమైన, మానసిక, కౌన్సెలింగ్ మద్దతు లాంటి పలు కరాల అత్యవసర, సాధారణ సేవలను అందిస్తోందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చిత్రీకరిస్తున్నారు
జిల్లా ఎన్నికల ఇంచార్జి ఈశ్వర్‌సింగ్ ఠాగూర్

మెదక్ అర్బన్, అక్టోబర్7 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ పథకాల పేరు మార్చి రాష్ట్ర పథకాలుగా భారాస ప్రభుత్వం చిత్రీకరిస్తుందని మెదక్ జిల్లా ఎన్నికల ఇంచార్జి ఈశ్వర్‌సింగ్ ఠాగూర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ పథకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి బుక్‌లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడగకుండానే రాష్ట్రానికి అన్నీ ఇచ్చిందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కప్పిపుచ్చుతుందన్నారు. భారాస నాయకులు రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఏమీ ఇవ్వట్లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు వివరించాలన్నారు. విడుదల చేసిన బుక్‌లెట్‌ను అందరికీ అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకరించడం లేదని సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, అసెంబ్లీ ఇంచార్జి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, పంజా విజయ్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ డిఎంకు రాష్ట్ర స్థాయి అవార్డు

అవార్డు అందుకుంటున్న డిఎం,సిబ్బంది

హుస్నాబాద్,అక్టోబరు7,ప్రభాతవార్త

గత రాఖీ పౌర్ణమి రోజున హుస్నాబాద్ డిపో రాష్ట్ర స్థాయిలో అత్యధిక ఆదాయాన్ని సంపాదించిన నేపథ్యంలో శనివారం రోజున ఆర్టీసి ఎండి సజ్జనార్ హైదరాబాద్‌లోని ఆర్‌టిసి భవన్‌లో కరీంనగర్ రీజినల్ స్థాయిలో బహుమతిని రీజినల్ అధికారులతో కలిసి హుస్నాబాద్ డిపో వెంకటేశ్వర్లుతో పాటు రీజినల్‌లో బెస్ట్ మెకానిక్‌గా హుస్నాబాద్ డిపోకు చెందిన సంపత్,బెస్ట్ శ్రామిక్‌గా రాజకుమార్,బెస్ట్ లీడింగ్ హ్యాంగ్‌గా పోచయ్యలకు అవార్డులు అందిచినట్లు డిఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు
-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్7 ప్రభాతవార్త:

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు మారుతి హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమలో ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించే కార్యక్రమాన్ని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధి చేసిన ప్రతి ఇంటికీ నల్లా నీరు అందించి ప్రజలకు త్రాగునీరు కష్టాలు తొలగించారని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిజిలి రాజు, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, బీజీఎం చంద్రశేఖర్, ఏఈ అమీరుద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, చౌటకూరి మైపాల్‌రెడ్డి, చౌటకూరి సురేందర్‌రెడ్డి, ఆంజనేయులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కైలాసానికే..

-వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ రన్‌ఔట్, బిజెపి డక్‌అవుట్
-అభివృద్ధిదో దూసుకుపోతున్న తెలంగాణ
ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు

పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న మంత్రి హరీష్‌రావు

జహీరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త: కాంగ్రెస్‌కు ఓటేస్తే కైలాసానికే అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి, పేదలందరికి సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లోని బాగారెడ్డి స్టేడియంలో లబ్దిదారులకు సంక్షేమ అభివృద్ధి పథకాలను పట్టాలను చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 175 కోట్లతో పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను లబ్దిదారులకు అందచేశారు. నియోజకవర్గానికి ఒక్క రోజే 175 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 204 కోట్ల రూపాయలను స్వయం సహాయక గ్రూపుల వారికి ఆర్థిక సహాయం అందించామన్నారు. పట్టణంలో అన్ని కులాల వారికి భవనాలకు స్థలంతో పాటు కోటి రూపాయలను అందించామన్నారు. మైనార్టీలకు షాది ఖానాతో పాటు స్మశాన వాటికకు 5 ఎకరాలను కేటాయించామని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు చేసి పేదల విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లుగా తయారు చేశామన్నారు. మైనార్టీ సంక్షేమనికి మైనార్టీ గురుకుల పాఠశాలలు సైతం ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు మైనార్టీల కొరకు చేసింది శూన్యమని, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి అభివృద్ధిని విస్మరించి పాలన చేశారని ఆరోపించారు. జహీరాబాద్ నియోజకవర్గం గత 10 సంవత్సరాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రోడ్లు, మురుగు కాల్వలు, సెంట్రల్ లైటింగ్ 12 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, ఐసు కేంద్రం ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య ఏవలు అందిస్తున్నామన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కాదు కాదా కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కే అవకాశాలు లేవన్నారు. బిజెపి అధ్యక్షులు జేపి నడ్డా రాష్ట్రంలో వచ్చే ఎన్నికల తర్వాత హంగు ఏర్పడుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ రన్ అవుట్, బిజెపి డక్ అవుట్ కావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ సెంచరీ కొట్టడం ఖాయమన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను మంత్రి శంకుస్థాపన

జహీరాబాద్ పట్టణంలో శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణ సమీపంలోని హోతి(కె)లో నిర్మించిన 660 డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు అందచేశారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గృహలక్ష్మి లబ్దిదారులకు, బిసి బంధు, మైనార్టీ బంధు, కుల సంఘాల భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం, టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ మఠం భిక్షపతి స్వామి, బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆర్‌డిఓ వెంకరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఓ సుమతి, న్యాల్‌కల్, మొగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, అరుణ విజయమోహన్‌రెడ్డి, ఎంపిపి అంజమ్మ, బిఆర్ఎస్ నాయకులు, ఆయా శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేతకి సంగమేశ్వరుడిని దర్శించుకుంటున్న మంత్రి హరీష్‌రావు

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి హరీష్‌రావు

ఝరాసంగం, అక్టోబరు 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి హరీష్‌రావును ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ ఇఓ శశిదర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, ఆలయ కమిటి బాధ్యులు ఎంపి నాగేష్, లక్ష్మయ్య, నాగన్న, సజ్జన్ మల్లికార్జున్ పాటిల్ సంగన్న ముదిరాజ్, ఆలయ అర్చకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు అందించిన మంత్రి హరీష్‌రావు

ఝరాసంగం, అక్టోబరు 7, ప్రభాతవార్త: మండలంలోని బిడెకన్నె గ్రామానికి చెందిన రైతులకు శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రాఉ భూమి పట్టాలను పంపిణి చేసి రైతుల 52 బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు ప్రకటించారు. భూ సమస్యలపై ధరఖాస్తు చేసుకున్న రైతులదరికి న్యాయం జరిగేలా కలెక్టర్ దృష్టికి తీసుకపోతామని, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్దగా ఆలోచిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, టివ్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై ఉద్యమంలా ప్రచారం

ఓటుపై ప్రజల అవగాహనకై విభిన్న కార్యక్రమాలు
హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి బెన్‌షాలోమ్

సైకిల్ ర్యాలీలో యువతకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హుస్నాబాద్,అక్టోబరు7,ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు దేశంలోని తెలంగాణ రాష్ట్రంతో పాటు రాజస్థాన్, మిజోరం, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరగ నున్న నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్న ఎన్నికల కమిషన్ నిర్ణయంతో ఒకడుగు ముందుకు వేసి తెలంగాణ రాష్ట్రంలోని హుస్నాబాద్ ప్రాంతంలోని ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఆయా పార్టీల నాయకులు ప్రయత్నాలు సాగించడంలాంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని ప్రధానంగా డబ్బు,మద్యం లాంటి వాటికి ఓటర్లు లొంగిపో కుండా చైతన్యవంతులై తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నడుచుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గం లోని రెవెన్యూడివిజనల్‌అధికారి బెన్‌షాలోమ్ ప్రజలను చైతన్యం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో గత మాసం కాలంగా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్క న్నపేట,కోహెడ, భీమదేవరపల్లి, చిగురుమామిడి,సైదాపూర్,ఎల్కతుర్తి మండలాల్లో నిత్యం పలు చైన్య కార్యక్రమాలను నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఓటు విషయంలో ఓటర్లు చాలా అప్రమత్తంగా ఉండాలని ఇందుకు గాను ముందుగా ఓటర్లను ఈవిఎం వినియోగంపై అవగాహన కల్పిస్తూనే వారిని ఇంకా చైతన్యం చేసేందుకు ఓటు విలువను తెలుసుకునేలా వారిని ఫైవ్‌కె రన్,సీనియర్ సిటిజన్‌లకు ఎన్నికల అధికారులు పక్కా అవగాహన కల్పిం చేందుకు సమావేశాలు నిర్వహిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కు ఓటును ఆయుధంలా ప్రతీ ఒక్కరూ వినియోగించుకు నేలా సూచిస్తున్నారు.ఇందుకోసం చేపట్టిన కార్యక్రమాల్లో 2023ఎన్నికల సమయంలో ఓటరు నమోదుశాతం కొత్త ఓటర్లు కలుపుకుని పద్దెనిమిది నుండి పందొమ్మిది సంవత్స రాల వయసు కలవారు నమోదును పెంచేందుకు హుస్నా బాద్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారితో పాటు రెవెన్యూ డివిజనల్‌అధికారి ఆధ్వర్యంలో కోహెడ తహసీల్దార్ సురేఖ ను నోడల్ అధికారిగా నియమించుకుని స్వీప్‌లో భాగంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నారు.ఇందులో ఫైవ్‌కెరన్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ నిర్వహించారు.

నూతన ఓటర్ల నమోదు కోసం నియోజకవర్గంలోని డిగ్రీ కళాశాలల్లో పెద్ద ఎత్తున క్యాంపెయిన్ నిర్వహించి యు వతను చైతన్యపరిచి వారి ఓట్లను నమోదు చేయించారు. ఇందుకోసం హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్టోరల్ లిటరరీ తరగతులను నిర్వహంచుకోవడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రాస్‌స్టేట్ సైకిల్‌ర్యాలీని ఆహ్వానించి హుస్నా బాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి,భీమదేవరపల్లి, హుస్నా బాద్, కోహెడ మండలాల్లో ఏర్పాటు చేసి ఓటర్లకు ఓటు విలువపై ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండేలా చైతన్యం చేయడం జరిగింది.

15 నుంచి ఏడుపాయల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు

పాపన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిదిలో ఈ నెల 15వ తారీఖ నుంచి దసరా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయి 23వ తారీఖు వరకు కొనసాగుతాయని ఆలయ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డిలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన 15వ తారీఖున ఉత్సవాలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అమ్మవారికి పట్టువస్రాలు అందించి ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు. 15న ఆదివారం పాడ్యమిని పురష్కరించుకుని అమ్మవారిని శైలపుత్రి (బాలత్రిపుర సందరి)గా, 16న విదియను పురష్కరించుకుని బ్రహ్మచారిణి (గాయత్రీ దేవి)గా గులాభి రంగులో, మూడవ రోజు తదియను పురష్కరించుకుని చంద్రగంట (అన్నపూర్ణ)గా నీలం రంగులో, 4వ రోజైన బుధవారం చవితిని పురష్కరించుకుని కుష్మండ (వనదుర్గ)గా ఆకుపచ్చ రంగలో, 5వ రోజైన గురువారం పంచమిని పురష్కరించుకుని స్కంద మాత (మమాలక్ష్మి)గా పెసరు రంగులో, 6వ రోజైన శుక్రవారం షష్టి (మూల నక్షత్రం) పురష్కరించుకుని కాత్యాయని (సరస్వతి)గా తెలుపురంగులో, 7వ రోజైన శనివారం సప్తమిని పురష్కరించుకుని కాలరాత్రి (దుర్గాదేవి)గా ముదురు నీలం రంగులో, 8వ రోజైన ఆదివారం అష్టమిని పురష్కరించుకుని మహాగౌరి సిద్ది రాత్రి (మమిషాసుర మర్ధినిగా ఎరుపు రంగు చీరలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. చివరి రోజైన సోమవారం నవమి, దశమి (విజయ దశమి)లను పురష్కరించుకుని రాజరాజేశ్వరి దేవిగా మెరూన్ రంగులో దర్శనమిస్తారాన్నరు. అక్టోబరు 20న ఉదయం 11 గంటలకు బోనాల తీసే కార్యక్రమం, 22న ఆదివారం చండీ హోమం నిర్వహిస్తారన్నారు. శరన్నవరాత్రులు ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్, ఇఓలు పేర్కొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

మాట్లాడుతున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అల్లాదుర్గం, అక్టోబర్ 7, ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాగోగుల కోసం అహర్నిషలు కృషి చేస్తుందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండల గడిపెద్దాపూర్, ముప్పారం, చిల్వర్, గొల్లకుంట, తండా పలు గ్రామాలలో శనివారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ముప్పారం గ్రామంలో నరపజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన ఆసుప్రతిని ప్రారంభించి దసరా కానుకగా మహిళా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పలు వీధులలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. యువతను ప్రోత్సహించేందుకు గాను క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి యువతకు మరింత ఉత్సాహం కలగజేసేందుకుగాను క్రీడా కిట్‌లను యువతకు అందజేశారు. ముప్పారం, చిల్వేర్, గడిపెద్దాపూర్,నడిమితాండాలో కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముప్పారం తండాలో భవాని మాత ఆలయానికి ప్రహారీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయనతోపాటు స్థానిక ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాశీనాథ్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు, వైద్యాధికారి అశ్విని, గ్రామ సర్పంచ్ సుభాష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అందరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా..

మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

పాపన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చేసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మినగర్‌లోని యస్‌యస్‌ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పెద్దలు దోచుకున్న లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని మంత్రి హరీష్‌రావును ప్రశ్నించారు. సంపాదించడమే కాకుండా సేవా కార్యక్రమాలు చేసే దృఢత్వం కలిగి ఉండాలని మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా మెదక్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. దళిత, బీసి బంధు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, అలా చేయకపోతే ఇళ్ల వద్ద నాయకులను ఘేరావ్ చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ యువ నేత రోహిత్‌రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని, అందుకు ప్రజలు ఆశీర్వదించాలన్నారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటామన్నారు. గడీల పాలనను చరమగీతం పాడటం తథ్యమన్నారు అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాలను గడప గడపలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకుఉ ముసలి కన్నీరు పెట్టుకుని ఓట్ల కోసం వస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వకీల్ జీవన్‌రావు అన్నారు. అబద్దాల మంత్రి హరీష్‌రావును నమ్ముకుంటే గోదారి ఈదినట్టేనని విచారం వ్యక్తం చేశారు. ఎల్

ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

బిఆర్ఎస్ అభ్యర్థి బిఎల్ఆర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్ఆర్,కార్పొరేటర్ పన్నాల

నాచారం,అక్టోబర్ 7 ప్రభాతవార్త: ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే ఉప్పల్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్‌లో విఎన్ఆర్ గార్డెన్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధ్యక్షత బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బిఎల్ఆర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు రెండు నెలలు కష్టపడి గెలుపుకోసం కృషి చేస్తే తాను నియోజక వర్గాన్ని 5సంవత్సరాల పాటు అభివృద్ధి చేసి చూపిస్తానని హామినిచ్చారు. ఉద్యమకారులందరికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. పారిశ్రామిక వాడలల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నివాసయోగ్య ప్రాంతాలుగా మార్చినట్లు చెప్పారు. నియోజక వర్గానికి వందపడకల ఆసుపత్రి మంజూరు చేయించానని వెల్లడించారు. కార్యకర్తలందరికి ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పిస్తానని హామి నిచ్చారు. డిగ్రి, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అశోక్‌నగర్‌లో హైటెన్షన్ వైర్ల సమస్యను, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూర్ అంజయ్య, తండా వాసుదేవ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది

మంత్రి తలసాని

వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న మంత్రి తలసాని, సినీనటులు నిఖిల్ సిద్ధార్థ్,విశ్వక్‌సేన్

కంటోన్మెంట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదయ్య నగర్ మున్సిపల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన తలసాని ఛాలెంజ్‌కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్ ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోని దేశాలు క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం వారికి తగిన ప్రోత్సాహాన్ని కూడా అందించాలన్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో 5 టీమ్‌లు పాల్గొనగా ఆర్మీ రెడ్ టీమ్ మొదటి బహుమతి కైవసం చేసుకుంది. దక్షిణ మధ్య రైల్వే ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అదే విధంగా బాలికల విభాగంలో 4టీమ్‌లు పాల్గొనగా ఆదయ్య నగర్ టీమ్ మొదటి బహుమతి కైవసం చేసుకుంది. స్పోర్ట్స్ అథారిటీ టీమ్ ద్వితీయ స్థానం సంపాదించుకుంది. పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేయడంతో పాటు మెమోంటోలు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంపద పెంచి పేదలకు పంచడమే సిఎం కేసిఆర్ లక్ష్యం

గృహలక్ష్మీ పథకం పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే వివేకానంద్

లబ్దిదారులకు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండిమైసమ్మ-దుండిగల్ మండలం, బహాదూర్‌పల్లిలోని మేకల వేంకటేశం ఫంక్షన్‌హాల్లో శనివారం ఏర్పాటు చేసిన గృహలక్ష్మీ పథకం పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన 679, కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన 110, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిని 10మంది లబ్దిదారులకు ఆయన గృహలక్ష్మీ పథకం పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు గృహలక్ష్మీ పథకం ఓ వరమని పేదల సొంతింటి కల నేరవేర్చిన మహానుభావుడు సిఎం కేసిఆర్ అన్నారు. గృహలక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. రాష్ట్ర సంపద పెంచి పేదలకు పంచడమే సిఎం లక్ష్యమని, బిఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో కమీషనర్ సత్యనారాయణరావు, తహసీల్దార్ సుచరిత, కెఎంసి చైర్మన్ శ్రీశైలంయాదవ్, డిఎంసి వైస్‌చైర్మన్ పద్మారావు, డిఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎలుగారి సత్యనారాయణ, సీనియర్ నాయకులు రవీందర్‌యాదవ్, నాగరాజుయాదవ్, జక్కుల శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు, లబ్దిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

షేక్‌పేట్‌లో కోటి రూపాయలతో పైప్‌లైన్ పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త : షేక్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో జూబ్లీహిల్స్ ఎమ్మెలే య, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హకీంషా కాలనీలో 18 లక్షలతో సెవరేజ్ పైప్‌లైన్, విరాట్ నగర్‌లో 6.5లక్షలతో మంచినీటి పైప్‌లైన్, డైమండ్ డీల్ కాలనీలో 25లక్షలతో, 9లక్షలతో నగర్ కాలనీలో సెవరేజ్ పైప్‌లైన్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా షేక్‌పేట్ విలేజ్ సెవరేజ్ పైప్‌లైన్ 30 లక్షలతో, వివేకానందనగర్ కాలనీలో 16.50 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ కోసం మంజూరైనవి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్, గౌరీ శంకర్, పజ్జాద్, అకీల్, అక్బర్ భాయ్, ఎల్లేష్, రాము, శ్రీనివాస్, రమేష్, వీరేష్, నాగరాజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ శనివారం పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని నర్మదా నర్సింగ్ హోం సమీపంలో మాధవరావు లేన్ రోడ్డు నిర్మాణం పనులను పురోగతిని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్, జిహెచ్ఎంసి ఏఇ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌తో కలిసి పరిశీలించారు. త్వరలోనే ఈ రోడ్డును ప్రజలకు అందుబాటోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అధికారులపై వత్తిడి తీసుకురావడం మూలంగానే త్వరితగతిన పనులకు సంబంధించి అనుమతులు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఆనందరావు, రెహ్మాత్ ఆలీ, సుధాకర్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం: సత్య శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 7, ప్రభాతవార్త : కార్మికుల జీవితాలతో అధికార ప్రభుత్వం చెలగాటమాడుతోందని టిపిసిసి అధికార ప్రతినధి డాక్టర్ సత్యంశ్రీరంగం మండిపడ్డారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ చౌరస్తా ఎమ్మార్వో ఆఫీస్ వద్ద తమ సమస్యల పరిష్కారం కోసం 13వ రోజు ఆశా వర్కర్ల ఆందోళనలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపి వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి, పిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లపై కక్ష సాధింపు ధోరణి మానుకొని వారి సమస్యలు పరిష్కరంచాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశా వర్కర్లను క్రమబద్ధీకరిస్తామని వారికి 18వేల జీతాన్ని ఇస్తామని ప్రకటించారని అన్నారు. వాటిని ఇప్పటివరకు అమలు చేయకపోవడంతోనే వారు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. మంత్రి కెటిఆర్ ఆశా వర్కర్లు వినతిపత్రం ఇస్తామన్న తీసుకునే పరిస్థితి లో లేదని అన్నారు. కరోనా సమయంలో ఆశా వర్కర్ల సేవలు మరువలేనివని అన్నారు. నిత్యం ప్రజలకు సేవలు చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం చులకనగా చూడటం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వీళ్ళ న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణంగా మద్దతిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వీళ్ళ డిమాండ్లను సమస్యలను అన్ని తీరుస్తామని హామి ఇచ్చారు. ఆశా వర్కర్లపై కక్ష సాధింపు ధోరణి మానుకొని వెంటనే వేతనం పెంచి, సమ్మె విరమింపచేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సెక్రటరీ ఐలాపురం రాజశేకర , కుక్కల రమేష్, కృష్ణరాజ్‌పుత్, రాము, నర్సింహాయాదవ్, వినయ్ ముదిరాజ్, జ్యోతి, రమాదేవి, విజయలక్ష్మీ, భారతమ్మ, రేణుక, జ్యోతి, మహేందం తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరెలు పంపిణి చేసిన కార్పొరేటర్

మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త: రానున్న బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని శనివారం వార్డు కార్యాలయంలో హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, అధికారులతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణి చేశారు. బతుకమ్మ, దసరా పండుగలను భక్తి, శ్రద్ధలతో కనుల పండువగా జరుపుకోవాలని ఆమె మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రజిత, సిబ్బంది, బిజెపి నాయులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్‌లోని నింబోలిఅడ్డలోగల ఎకె భవన్ లైన్‌లో 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్‌కు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ ఉమారమేష్‌యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

12 నుంచి టిటిడి డైరీలు, క్యాలెండర్ల విక్రయిం ప్రారంభం

సైఫాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు-2024 విక్రయాలు ఈ నెల 12 వ తేదీ నుంచి లిబర్టి వద్దగల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో విక్రయించబడును. 12 పేజీల శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఫొటోలతో ఉన్న క్యాలెండర్ ధర 130 రూపాయలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్ 20, శ్రీవారు పద్మావతిదేవి అమ్మవారు ఉన్న చిన్న క్యాలెండర్ ధర 15, టేబల్ క్యాలేండర్ 75, డైరీ పెద్దది 150 రూపాయలు, చిన్నది 120 రూపాయలకు విక్రయించబడును. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోగలరు.

సైక్లింగ్ వ్యాయమంతో ఆరోగ్యం

విద్యార్థికి చెక్కును అందజేస్తున్న కల్నల్ సంజయ్, డా. నవ్య

నాచారం,అక్టోబర్ 7 ప్రభాతవార్త: నేడు మారుతున్న జీవన శైలికి వ్యాయమం తరువాత సైక్లింగ్ కు ఎంతో ప్రాధాన్యత కల్గిఉందని కల్నల్ సంజయ్,అంకుర ఆసుపత్రి డా.నవ్య పేర్కొన్నారు. పల్లివి ఇంటర్నేషనల్ స్కూల్ ఆద్వర్యంలో సైక్లోథాన్ కార్యక్రమంలో భాగంగా విధ్యార్థుల తల్లి,తండ్రులకు, విధ్యార్థులకు 5కె.10కె సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కల్నల్ సంజయ్, అంకుర ఆసుపత్రి ఎండి డా.నవ్య, జాతీయ బాడి బిల్డర్ వాహిద్, డైరెక్టర్ సుశీల్ కుమార్‌లు పాల్గొని పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైక్లింగ్, యోగా ద్వార శారీరక ఆరోగ్యం పొందవచ్చన్నారు. వ్యక్తి గత వికాసానికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా పోటీలల్లో పాల్గొన్న పేరెంట్స్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ గ్రెసిల్డా రోజ్ పలువురు విధ్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

రాంగోపాల్‌పేట జీరా ఇందిరా నగర్ బస్తీలో పాదయాత్ర చేస్తున్న డాక్టర్ కోట నీలిమ

బేగంపేట అక్టోబరు 7,ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ విజ్ఞప్తి చేసారు.తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి సనత్‌నగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా విజయాన్ని ఇవ్వాలని కోరారు.ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇచ్చిందన్నారు.శనివారం రాంగోపాల్‌పేట డివిజన్ లోని జీరా ఇందిరా నగర్ లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తెలియజేసారు.రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉష,సురేష్,అబ్దుల్ ఖరీం,రెహమాన్, శ్రీకాంత్‌చారి,తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట డివిజన్‌లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా : గణేష్ యాదవ్

అడ్డగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ యాదవ్ తెలిపారు. డివిజన్ అధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అనీల్ కుమార్ యాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు.

సనత్‌నగర్ బిసిలకే కేటాయించాలి

అధిష్టాన వర్గం ఎఐసిసి, టి-పిసిసికి విజ్ఞప్తి చేసిన స్థానిక బిసి నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న విజయవర్ధన్‌నాయుడు

సైఫాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త: సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్‌ను స్థానికులైన బిసి అభ్యర్థులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ బిసి నాయకులు అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టాన వర్గం ఎఐసిసి, టి-పిసిసి నేతలకు వినతి పత్రాలను సమర్పించామని వారు తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి విజయవర్ధన్‌నాయుడు, డా.శివకుమార్, గుంటి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక శాతం బిసి ఓటర్లు ఉన్నారని, పార్టీ అధిష్టాన వర్గం బిసిలకే సీటు కేటాయిస్తే సునాయసంగా విజయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల ఓసి సామాజికి వర్గానికి చెందిన కొందరూ కోట నీలిమా, మర్రి ఆదిత్యరెడ్డి టెక్కట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, వారికి టిక్కెట్ కేటాయించరాదని కోరారు. ఎఐసిసిలో పనిచేస్తున్న పవన్ కోరా తన భర్తని కోట నీలిమా తనకు టిక్కెట్ వచ్చిందని సనత్‌నగర్ నియోజవర్గంలోని ఓటర్లకు, నాయకులకు మాయ మాటలు చెపుతూ ప్రచారం చేసుకుటున్నారని, ఆమె మాయ మాటలను ప్రజలు, ఓటర్లు నమ్మడం లేదని వారు స్పష్టం చేశారు. గతంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి, ఆయన కుమారుడు మర్రి శశిధర్‌రెడ్డికి బిసిలు ఓట్లు వేసి గెలిపించారని ఇప్పుడు కొత్తగా ఆయన కోడుకు ఆదిత్యరెడ్డి కూడా పోటికి సిద్ధమైనారని, ఇలా అగ్రవర్ణాలను గెలిపించుకుంటాపోతే దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీలో సేవలు అందిస్తున్న బిసి పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. కోట నీలిమా, ఆదిత్యరెడ్డికి సీటు కేటాయించరాదని స్థానికులైన, బిసిలైన తమకు అధిష్టాన వర్గం సీటు కేటాయించాలని, కల్లూరి విజయవర్ధన్‌నాయుడు, గుంటి సుధీర్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పాదయాత్ర ద్వారానే తెలుస్తాయి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కరపత్రాలను అందజేస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 7, ప్రభాత వార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేపడుతున్న పాదయాత్ర ద్వారా పలు సమస్యలు బయటపడుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని లైన్ రోడ్‌లోని గణేష్ దేవాలయం నుండి ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 57వ రోజు పాదయాత్రలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ (అర్బన్) బిజెపి అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, కృష్ణాగౌడ్, హరిప్రసాద్, బానేశ్, యాదగిరి, నరేష్, చంద్రారెడ్డి, రమేష్, రేవప్ప, రవి, అస్లాం, నాగేష్, తులసి, కార్తిక్, సాయి, తేజ, ఉషారాణి, కృష్ణవేణి, సురేష్, బ్రహ్మం, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు వరం లాంటివి

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 7, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ నిరుపేదలకు మేలు చేకూర్చేవేనని ఆయన ఆలోచన ముందుగా పేదల కుటుంబం నుంచి వెుదలవుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, జోనల్ కమీషనర్ మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించే గప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఇప్పటికే నిరుపేద విద్యార్థులైన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యం భోజనం పెట్టడమే కాకుండా నేడు అల్పాహారం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: రేఖ యాదగిరి

రూ.23.42.కోట్ల పనులకు ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులు


నార్సింగి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న చైర్ పర్సన్ రేఖ యాదగిరి, కమిషనర్ సురేందర్‌రెడ్డిలు

నార్సింగి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీలో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశంను నిర్వహించారు. కమీషనర్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు యాదమ్మ, విజిత ప్రశాంత్ యాదవ్, సునీత గణేష్, జి.శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, అరుణజ్యోతి, విజయ్ బాబు, దుర్గేష్ యాదవ్, ఉషారాణి, ప్రవళిక కిరణ్ తదితరులతో కలిసి రేఖ యాదగిరి సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యులందరి సూచలనలు, సలహాలు పరిగణనలోకి తీసుకొని పలు అభివృద్ధి పనులకు నిదులు ఖర్చు చేయాలని తీర్మాణం చేశామన్నారు. పార్కులు, స్మశాన వాటికలు, రోడ్ల పక్కన సుందరీకరణ పనులకు గాను రూ.13 కోట్లు, ఫుట్ పాత్‌లు, కమ్యూనిటీహాళ్లు, మాడ్రన్ లైటింగ్, పేయింటింగ్ పనులకు గాను రూ.10.42కోట్లను కేటాయిస్తున్నామని చైర్ పర్సన్ రేఖ యాదగిరి స్పష్టం చేశారు.

బిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన లోక్‌దళ్ పార్టీ

సైఫాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి, గతంలో దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే మాయ మాటలు చెప్పి ప్రజలను అకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆరోపించారు. ఆ పార్టీ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఓటర్లు నమ్మె స్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు. శనివారం లోక్‌దళ్ పార్టీ నగర కమిటి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ బిఆర్ఎస్‌కు సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ, కాకతీయ తదితర ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు మేలు చేస్తున్నందుకే మద్దతు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు రాజు, ముఖేష్, శ్యాం, గాయిత్రి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై వినూత్న రీతుల్లో అవగాహన కార్యక్రమాలు

సైఫాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మానసిక ఆరోగ్యంపై ఈ నెల 8వ తేదీ నుంచి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వినూత్న రీతుల్లో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నామని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. మోతుకూరి రాంచందర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు మానసిక ఆరోగ్యమనేది సార్వత్రిక మానవ హక్కు అనే నేపథ్యంతో తమ సంస్థ పైకార్యక్రమాలను నిర్వహిస్తున్నదని శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంపిక చేయబడిన కళాశాలల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సులు వివిధ అంశాల్లో సైకాలజి విద్యార్థులకు పోటీలు, మానసిక శిభిరాలు 15వ తేదీ వరకు నిర్వహించబడతా యన్నారు. ముఖ్యంగా మనిషి ఆ

సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

చేర్యాల,అక్టోబర్ 7, ప్రభాతవార్త : చేర్యాల మండలం శభాష్‌గూడెం, పెద్దరాజుపేట గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పం చ్‌లు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం భూ మిపూజ చేశారు. ఎంజిఎన్ ఆర్‌ఈ జిఏ నిధులతో శభాష్‌గూడెంలో రూ.8లక్షలు, పెద్ద రాజుపేట గ్రామం లో రూ.6లక్షల వ్యాయంతో ఈ పనులు చేపట్టినట్లు వారు తెలి పారు. కార్యక్రమాల్లో శభాష్‌గూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు స్వప్న, పెద్దరా జుపేట గ్రామ సర్పంచ్ నూనె వెంకటేష్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న టిడిపి నాయకులు

దీక్షలో కూర్చున్న నియోజకవర్గ టిడిపి నాయకులు

చేర్యాల,అక్టోబర్ 7, ప్రభాతవార్త : చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని జనగామ నియోజకవర్గంలోని చేర్యాల, మద్దూరు,కొము రవెల్లి, దూళ్మిట్ట మండలాల టిడిపి పార్టీ నాయకులు దీక్షలో కూర్చు న్నారు. జేఏసి నాయకులు చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 27వ రోజుకు చేరుకోగా నియోజకవర్గ టిడిపి పార్టీ నాయకులు కూ ర్చున్నా రు. వారికి జేఏసి చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో-చైర్మన్ పూర్మ ఆగంరెడ్డిలు కండువాలు వేసి దీక్షలను ప్రారంభించారు.

హోమంత్రిపై కేసు నమోదు చేయండి

హుస్నాబాద్,అక్టోబరు7,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి తన సెక్యూరిటిగార్డు (పోలీస్ కానిస్టేబు ల్)బాబునాయక్‌పై చేయి చేసుకోవడం సిగ్గుచేటని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. శనివారం రోజున ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరట హోంమంత్రి మరో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలోనే చేయి చేసుకో వడాన్ని తీవ్రంగా ఖండిచారు.ఈ విషయంపై పోలీస్‌శాఖ వెంటనే స్పందించి పోలీస్ అధికారిపై చేయిచేసుకున్న హోంమంత్రిపై కేసున మోదు చేసి చట్టప రమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో బిసి సంక్షేమ సంఘం నాయకులు వరియోగుల అనంతస్వామి, ప్రశాంత్,రాజేంద్రచారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు చెల్లింపులేవి...!?

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

హుస్నాబాద్,అక్టోబరు7,ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు అధికారులు గత మూడు నెలలుగా కూలీ డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం రోజున కూలీలకు డబ్బులు అందడం లేదని విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ మండలంలోని పందిల్ల తమ పార్టీ నాయకులతో కలసి జరుగుతున్న ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ మూడు నెలలుగా కూలీలు డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని కూలీలకు రావాల్సిన పూర్తి డబ్బులను జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని వెంటనే ఇప్పించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.చేసిన పనులకు డబ్బులు రాక పిల్లల ఫీజులు కట్టక పోగా బతుకమ్మ పండగ పూట ఇంట్లో నిత్యవసర వస్తులు కూడా లేక కొంతమంది ఇబ్బందులు పడుతుంటే మరి కొంత మంది కూలీలు విషజ్వరాల బారిన పడి వైద్యానికి డబ్బులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంలో ప్రభుత్వం,కలెక్టర్ వెంటనే స్పందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పందిల్ల గ్రామశాఖ కార్యదర్శి రఘుపతి,మండల నాయకులు మల్లయ్య,మల్లారెడ్డి,బాలయ్యతో పాటు రాజయ్య,వెంకటేష్,విజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని మతతత్వ దేశంగా మార్చేందుకు పిఎం మోడీ యత్నం

-టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి

మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

హుస్నాబాద్,అక్టోబరు7,ప్రభాతవార్త

ప్రజాస్వామ్యం ముసుగులో భారతదేశాన్ని ప్రధాని మోడీ మతతత్వ, కులతత్వ దేశంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి మండిపడ్డారు.శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని రావణాసురునిగా బిజెపి సోషల్ మీడియాలో చిత్రీకరించడాన్ని నిరసిస్తూ పార్టీ శ్రేణులతో కలసి రాస్తారోకో నిర్వహిం చి ప్రధాని మోడి చిత్రపటానికి రాక్షసునిగా రూపొందించి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఏ మతానికి చెందిన దేవాలయానికి వెళ్లినా ఆయనను బిజెపి నాయకులు బధనాం చేస్తున్నారని మండిపడ్డారు.రానున్న అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా దేశంలో మత,కుల తత్వాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విగాతం కలిగించేలా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేలా కాంగ్రెస్ వాదులు కార్యక్ర మాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,పార్టీ మండల అధ్యక్షులు బంకచందు, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య,హుస్నాబాద్ కౌన్సిలర్లు వల్లపు రాజు నాయకులు యాదవరెడ్డి,రజిత,వెన్న రాజు, బురుగు కిష్టస్వామి,బురుగు సతీష్,బాలయ్య,బాబు,సుధాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు - మన బడి పనులు ప్రారంభం

నిజాంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త : నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నేడు మన ఊరు మనబడి పథకం లో భాగంగా అదనపు గదులకు నిర్మాణం కొరకై 86 లక్షల రూపా యలు మంజూరు కాగా శనివారం మండల ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు ఆధ్వర్యంలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యను అందించాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి ప్రణాళిక ద్వారా పాఠ శాలను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని మండలాభివృద్ధికి అహర్ని శలు పాటుపడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరిరెడ్డి,ఉప సర్పంచ్ బాబు, ఇరిగేషన్ డిఇ శ్రీధర్, ఏఈ కుశాల్, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్ చైర్మెన్ బాగులు పాల్గొన్నారు.

కమిటీని రద్దు చేయాలని వినతి పత్రం అందిస్తున్న యూత్ సభ్యులు

కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలి

చేర్యాల,అక్టోబర్ 7, ప్రభాతవార్త : ఈనెల 6న కొంత మంది పట్టణ యూత్ గౌడ సభ్యులు నూతన కమిటిని ఎవరి అనుమతి లేకుండా కమిటిని ఏర్పాటు చేసుకున్నా రని ఆ కమిటిని రద్దు పరిచి పట్టణ గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలక వర్గం, కుల సభ్యుల, యూత్ సభ్యుల అనుమతితో నూతన యువజన సం ఘం కమిటిని ఏర్పాటు చేయాలని పట్టణ గౌడ పెద్దల, నూతన పాలక వర్గానికి యూత్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. త్వరలో గౌడ పెద్దల సమక్షంలో నూతన కమిటిని ఏర్పాటు చేయాలని యూత్ సభ్యులు కోరారు. సమావేశంలో అం బాల రాములుగౌడ్, నాగేశ్వర్, బుడిగే వెంకటేశం, చెక్కిళ్ళ కనకయ్య, పచ్చిమడ్ల సిద్ధిరాములు, బొంగోని భాస్కర్, పచ్చిమడ్ల సతీష్, గుడాల రాజు, పచ్చిమడ్ల వెంకటయ్య, పచ్చిమడ్ల రాములు, పచ్చిమడ్ల సాయికిరణ్, పచ్చిమడ్ల శ్రీనివాస్, రా వుల ఉమేష్, భాను చందర్, అంబటి గోపాల్, శేఖర్, అఖిలాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు భారీగా తరలిరావాలి

వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న ముదిరాజ్‌లు

చేర్యాల,అక్టోబర్ 7, ప్రభాతవార్త : నేడు సికింద్రాబాద్ పారేడ్ గ్రౌండ్‌లో జరిగే ము దిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు ము దిరాజులందరు భారి ఎత్తున తరలివచ్చి కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన ఆవరణలో పట్టణ అధ్యక్షుడు చింతల రవి ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మగౌరవ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శంకర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ పిలిస్తేకాదు తెలిస్తే రావాలని తమ హక్కులను కాలరాస్తున్న ప్రభు త్వాలకు ముదిరాజ్‌ల సత్తా చూపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ముదిరాజులు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాట యా దగిరిముదిరాజ్, మంజేమల్లేశం ముది రాజ్, తేలు ఇస్తారిముదిరాజ్, బోయిని రాజు ముదిరాజ్, యాట నాగయ్యముదిరాజ్, చెక్క మల్లయ్యముదిరాజ్, చింతల పర్శరా ములుముదిరాజ్, పులన్నగారి బిక్షపతిము దిరాజ్, జానకి స్వామిముదిరాజ్, చింల మల్లేశంముదిరాజ్, వెంకటేశంముదిరాజ్, బత్తెపులింగంముదిరాజ్, చింతల సిద్ధిరాజు ముదిరాజ్, చింతల నర్సింహులుముది రాజ్, పాక మధుముదిరాజ్, , చింతల సాగర్‌ముదిరాజ్ తదిరులు పాల్గొన్నారు.

నేటి కార్మిక గర్జనను విజయవంతం చేయాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న సంఘ సభ్యులు

చేర్యాల,అక్టోబర్ 7, ప్రభాతవార్త : నేడు జనగామ ప్రిస్టన్ గ్రౌండ్‌లో జరిగే కార్మిక గర్జన సభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శనివారం వీర న్నపేట, ముస్త్యాల గ్రామాల్లో కరపత్రాలు పంపిణి చేసి విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో ఈరి భూమయ్య, దండబోయిన వెంకటేష్, మహేందర్, భద్రయ్య, చేర్యాల ఎల్లవ్వ, మ్యాక లలిత, బింగి లచ్చవ్వ, రాసుల వెంకటవ్వ పద్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ సర్కారు ధ్యేయం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపిపి

చిన్నకోడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త : గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ సర్కారు ధ్యేయమని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామునిపట్ల, అనంతసాగర్, గోనెపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లో వారు పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైనా నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇబ్రహీంనగర్, గోనెపల్లి గ్రామాల మధ్య రహదారిపై రూ.5.60 కోట్లతో నిర్మించిన బ్రిడ్జిన ప్రారంభించడం జరిగిందన్నారు. రామునిపట్ల, గోనెపల్లి గ్రామాల మధ్య రూ.14.45 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందుకుగాను శంకుస్థాపన చేసినట్లు వివరించారు. రాజీవ్ రహదారికి అన్ని గ్రాగల లింకు రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పూర్తి చేయాలన్నారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికా రులు వేలేటి రాదాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, మేడికాయల వెంకటేశం, కాముని ఉమేష్‌చంద్ర, నముండ్ల రామచంద్రం, భూంపల్లి బాపురెడ్డి, సామకూర విజయలింగం, నెమిలి సుభాష్, తాళ్లపల్లి స్వరూప ఎల్లయ్యగౌడ్, జేరిపోతుల శ్రీనివాస్, బండి పద్మమల్లేశం, గంగ సరిత పర్శరాములు, కీసరి పాపయ్య, గుజ్జ రాజు, మిట్టపల్లి గణేష్, శ్రీనివాస్, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

బుర్ర రాజేందర్‌కు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

హుస్నాబాద్,అక్టోబరు7,ప్రభాతవార్త హుస్నాబాద్ పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్‌ను బహుజన సాహిత్య అకాడమి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు.శనివారం హైదరాబాద్‌లో జరిగిన అకాడమి సమావేశంలో మాట్లాడుతూ రాజేందర్ 23 సంవత్సరాలుగా ప్రయివేట్ ఉపాధ్యాయునిగా విశిష్ట సేవలు అందిస్తూ అంచలంచలుగా ఎదిగి పాఠశాలను ఏర్పాటు చేసుకున్నారని ఆయన కష్టాన్ని గుర్తించిన అకాడమి ఆయనను జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన అవార్డు పత్రాన్ని ఆయనకు అందజేశారు.ఈ అవార్డును డిసెంబరు 15న ఢిల్లీలోని జాతీయ కార్యాలయంలో అందిచనున్నట్లు తెలిపారు.

జాతీయ అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న బుర్ర రాజేందర్

హమాలీలకు యూనిఫామ్, టిఫిన్ బాక్సులను అందిస్తున్న ఎఎంసి చైర్మన్ విజితవేణుగోపాల్‌రెడ్డి

మార్కెట్ కమిటీల అభివృద్ధిలో హమాలీ కృషి

సిద్దిపేట ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి

సిద్ధిపేట రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్‌లో శనివారం వ్యవసాయ మార్కెట్ హమాలీలకు యూనిఫామ్, టిఫిన్ బాక్సులను ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగో పాల్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో వ్యవసాయ మార్కెట్ హమాలీ అడపడుచులకు2 చీరలు, పురుషులకు 2 డ్రెస్సులను పంపిణీ చేశారు. మార్కెట్ యార్డులో పని చేస్తున్న 335 మందికి యూనిఫామ్‌లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీల అభివృద్ధిలో హమాలీ కార్మికుల కృషి ఎంతో ఉంటుందన్నారు. హమాలీల సమస్యలు తమ సమస్యలాగా భవించి పరిష్కారం చేస్తానని తెలిపారు. హమాలీ కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ గంప రామచంద్రరావు, డైరెక్టర్లు దరిపల్లి శీను, మురంశెట్టి సంతోష్, హేమంత్, పోసంగిరి సత్యంరెడ్డి, నక్క రాజేందర్, సంపంగి తిరుపతి, మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

రూ.90.350 నగదు, సెల్‌ఫోన్లు, బైక్‌ల స్వాధీనం

పేకాటరాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని హనుమాన్‌నగర్‌లోని మహ్మద్ నసిరొద్దీన్ ఇంట్లో పేకాట అడుతున్నట్లు వచ్చిన నమ్మ దగిన సమాచారం మేరకు శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి రూ.98.350 నగదు, 7 బైక్‌లు, 12 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్ క్ పోర్స్ సీఐలు రమేష్, నరేష్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పేకాట అడుతున్నట్లు వచ్చిన నమ్మదిగన సమాచారం మేరకు నసిరొద్దీన్ ఇంటిపై దాడి చేయగా పేకాట అడుతున్న 12 మంది పట్టుబ డినట్లు తెలిపారు. పేకాట అడుతున్న మహ్మద్ నసిరొద్దీన్, పల్లె ప్రభాకర్, పల్లె సురేందర్, కడవెర్గు శ్రీనివాస్, కాసనగొట్టు విశ్వనాథం, గ్యాదరి కృష్ణ, గ్యాదరి వెం కటేష్, చింత సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్, దోమ వాసుదేవారెడ్డి, తాళ్ల శ్రీనివాస్, ఇప్ప శ్రీకాంత్‌రెడ్డిల నుంచి రూ.98.350 నగదు, 7 బైక్‌లు, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నగదు, సెల్‌ఫోన్లు,బైక్‌లను వన్ టౌన్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట అడుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 8712667100కు సమాచారం అందించాలన్నారు. పేకాట జూదం లాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

రాజ్యాధికారం వస్తేనే ముదిరాజ్‌ల బతుకులు బాగుపడతాయి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త : రాజ్యాధికారం వస్తేనే ముదిరాజ్‌ల బతుకులు బాగుపడతాయని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి అన్నారు. ఈనెల 8న హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముదిరాజ్‌ల అధ్వర్యంలో అత్మగౌరవ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుం దన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొమురవెల్లిలో ముదిరాజ్‌ల అత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్లను అవిష్కరించి మాట్లాడా రు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో చట్టసభల్లో ముదిరాజ్‌లకు స్థానం లేకుండా పోయి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే, ఎంపి స్థానాలు కేటాయించాలన్నారు. ముదిరాజ్‌లకు రాజకీ యంగా సముచిత స్థానం కల్పించని పార్టీలకు ముదిరాజ్‌లు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ముదిరాజ్‌ల అత్మగౌరవ సభకు ఇంటికో ముదిరాజ్ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తేలు శ్రీనివాస్, సార్ల కిష్టయ్య, అన్నబోయిన సురేష్, బచ్చలి శ్రీశైలం,నీల బిక్షపతి, మల్లం బాయల్య, దండు నర్సింలు, పాశం చంద్రయ్య, రమేష్, మేడికుంట శీను, గొల్లపల్లి అంజనేయులు, పాశం యాదగిరి, తేలు పెద్దులు, గొల్లపల్లి నాగరాజు, పాశం యాదగిరి, ఎల ప్రవీణ్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న ఎమ్మెల్యే

సీపీఎం మండల కార్యదర్శి సత్తిరెడ్డి

కొమురవెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తూ ప్రజలను పట్టించుకోకుండా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తిరు గుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి శెటిపపల్లి సత్తిరెడ్డి మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మా ట్లాడారు. జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మార్చుతున్నారన్న ప్రచారంతో నియో జకవర్గ ప్రజలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే తిరుగుతున్నారని తెలిపారు. నియో జకవర్గంలోని ప్రజలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలలో గృహాలక్ష్మీ పథకం కింద లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందిస్తుంటే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాత్రం కమిషన్ల కోసం తిరుతున్నారని అరోపించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని సర్కారు ఇచ్చిన హామీ అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ సర్కారుకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, ఉల్లంలపికల సాయిలు, తాడూరి మల్లేశం, శ్రవణాచారి, ఉల్లంలప్లి నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

గిర్మాపూర్‌లో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

వర్గల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): గ్రామాల్లో పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని, గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. వర్గల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాగట్ల సత్తయ్యను ప్రతాప్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నూతన గ్రామపంచాయతీల నిర్మాణాలకు శ్రీకారం చుట్టగా గ్రామాల్లోని సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, ఎంపిటిసి జయమ్మ భీమ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవుని సన్నిదిలో ముస్లీం మహిళ

చిన్నశంకరంపేట,అక్టోబర్ 7,ప్రభాతవార్త: ముస్లీం మహిళలు అక్కడక్కడా దేవుడి ఊరేగింపులో పాల్గొనడం సహజం. చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన షమీం శనివారం స్థానికంగా ఉన్న హనుమాన్ దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహించింది. అన్ని మతాలలో భవంతుడు ఒక్కడే అని, ప్రతి ఒక్కరు హిందూ-ముస్లీం బాయి బాయిగా మెలగాలని ఆమె కోరారు.

టి.రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్‌గణేష్

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త : టి.రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్.విజయ్‌గణేష్ నియా మకమయ్యారు. హైదారాబాద్‌లో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమంటి శ్రీనివాలు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సి.హెచ్.విజయ్‌గణేష్‌ను నియమి స్తూ నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌గణేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తూ సం ఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సహాయ సంఘాల సభ్యులకు సీలింగ్ ఫ్యాన్‌ల పంపిణి

మనూర్, అక్టోబరు 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లోని ఐకెపి కార్యాయలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం స్వయం సహాయక సంఘాల మహిళలకు సబ్సిడీపై సీలిం గ్ ఫ్యాన్‌లను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ షజలుద్దీన్, ఐకెపి ఎపిఎం వంశీకృష్ణ, డిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు , సర్పంచ్‌లు శివాజీరావు, అనిత సుధాకర్, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ బ్రేయిన్ వినియోగంతో వ్యక్తిత్వ వికాసం

-వ్యక్తిత్వ వికాస నిపుణులు నర్సింహారెడ్డి

పాపన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త: సూపర్ బ్రేయిన్ వినియో గంతో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్ర మైన పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార

పుల్కల్‌లో సమ్మెలో పాల్గొన్న ఆశ వర్కర్లు

డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి: ఆశవర్కర్లు

కంది, అక్టోబరు 7, ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శనివారినికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు యాదమ్మ, శోభారాణి, లక్ష్మి నర్సమ్మ, సుమలత, విజయాలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుణంగా తమకు నెలకు 18వేల రూపాయల వేతానాన్ని ఫిక్స్ చేయాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, 5 లక్షలకు ప్రమాద భీమా, 5లక్షల రూపాయల పదవీ విరమణ ప్రయోజనం తదితర 18 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన ముదిమాణిక్యం కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

పుల్కల్, అక్టోబరు 7, ప్రభాతవార్త: మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన గొల్లాకురుమ సంఘానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కుటుంబాల సభ్యులు శనివారం ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్ష్యంలో కారెక్కారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీ ఖండువాలు కప్పి కారెక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆయా పార్టీల నాయకులు ఉరకలు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రెస్మా జిల్లా అధ్యక్షులుగా ప్రభు

ట్రెస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపటేల్ ప్రభును సన్మానిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రావు

సదాశివపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త: ట్రెస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయ కారస్పాండెంట్ మాలిపటేల్ ప్రభును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాలిపటేల్‌ను రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా బాధ్యులు ఉత్తర్వులు అందచేసి శాలువాతో సత్కరించారు. తనను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన శేఖర్‌రావు, అందుకు సహకరించిన ప్రధాన కార్యదర్శి మధుసూదన్, జిల్లా చైర్మన్ పూసల లింగాగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అంథోనిరెడ్డి, జిల్లాలోని ఆయా పాఠశాలల యాజమాన్యాలకు ధననయవాదములు తెలిపారు. పాఠశాలల యాజమాన్యల సమస్యల కృషికి తన వంతు సహకారం అందచేస్తామన్నారు.

13వ రోజుకు చేరిన ఆశ వర్కర్ల సమ్మె

రెవిన్యూ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న ఆవ వర్కర్లు

జహీరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త: న్యాయమైన 18 డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా నాయకులు ఎస్ మహిపాల్ మహళలకు సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. గ్రామ స్థాయిలో ప్రజల ఆరోగ్య భద్రతను రౌండ్ ద క్లాక్‌గా పర్యవేక్షిస్తున్న ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు రాకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి ఆశలకు నెలకు 18వేల రూపాయల వేతనాన్ని అందించి అవసరమైన సహాయం అందించాలని మహిపల్ డిమాండ్ చేశారు. సమ్మెలో మండలంలోని ఆయా గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు..

చలో హైదరాబాదును విజయవంతం చేయండి

రామాయంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త ః

ఈనెల 8వ తేదీన హైదరాబాదులో జరిగే ముదిరాజుల నిరసన, ఆందోళన కార్యక్రమానికి ముదిరాజ్ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని ముదిరాజ్ బంధువులను కోరారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ మా ముదిరాజ్ యువకులు చైతన్యవంతులై ఉన్నారని ఇకమీదట మీ రాజకీయ జిమ్మికులు, ఎత్తుగడలు మా ముదిరాజుల పైన చెల్లవని అన్నారు. అన్ని రాజకీయ పార్టీ మనుగడ మా ముదిరాజుల ఓటర్లతోనే నడుస్తున్నాదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అలాగే రాజకీయ పార్టీలు వారి మనుగడకే ముదిరాజ్ ఓట్లను వాడుకుంటున్నారని ఏ ఒక్క ముదిరాజ్ బంధువును సైతం పార్టీలు దగ్గరికి తీసుకోవడం లేదన్న విషయం నగ్నసత్యమని వారు వాపోయారు. ఇక మీదటైనా రాజకీయ పార్టీ నాయకులు వారి వంకర బుద్ధిని మార్చుకొని ముదిరాజులకు సముచితమైన స్థానాన్ని ఇవ్వాలని వాళ్లు డిమాండ్ చేశారు. ఒకవేళ ఏ రాజకీయ పార్టీ అయినా ముదిరాజ్‌లను గుర్తించకపోతే ఆ రాజకీయ పార్టీలకు భవిష్యత్తు లేకుండా చేయడమే మా ముదిరాజుల ముందున్న అంశమని రాజకీయ పార్టీల నాయకులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ముదిరాజ్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఏబిలియన్ ఫీల్స్ ఫర్ ఏ బిలియన్ ఫ్యాన్స్ ఆవిష్కరణ

ప్రపంచ స్థాయిలో క్రికెట్‌తో తమ దీర్ఘకాల అనుబంధాన్ని బలోపేతం చేసుకుంటూ సీగ్రమ్ రాయల్ స్టాగ్ ఒక వినూత్నమైన లీనమయ్యే ఏఐ ఆధారిత అభిమానుల అనుభవాన్ని ఏబిలియన్ ఫిల్స్ ఫర్ ఏబిలియన్ ఫ్యాన్స్ విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది.

మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ ఇటిఎఫ్ ప్రారంభం

మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేజేజ్మెంట్ కంపెనీ మోతీలాల్ ఓస్వాల్ నిఫ్టీ 500 ఇటి ఎఫ్‌ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఎక్స్ఛేంజ్ -ట్రేడ్‌డ్ ఫండ్ భారతదేశం యొ క్క లిస్టెడ్ మార్కెట్ క్యాపిటలైజేషన్లో 90 శాతం కంటే ఎక్కువ పెట్టుబడిదారులకు బహిర్గ తం చేయడం మరియు భారతదేశ వృద్ధి కథనంలో పాల్గొనడానికి అద్భుతమైన అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పోరేటర్ పుష్పనగేష్

సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పోరేటర్

రామచంద్రాపుం, అక్టోబరు 7, ప్రభాతవార్త: రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ కాలనీ వాసులను శనివారం అడిగితెలుసుకున్నారు. కాలనీలో ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు నిర్మించడంతో రోడ్డు అస్థవ్యస్థంగా మారడంతో కార్పోరేటర్ పుష్పనగేష్ కాలనీలో 50లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ కాలనీలో పర్యటించారు. కాలనీలో దశల వారిగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కార్పోరేటర్ వివరించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, విఠల్, క్రిష్ణరెడ్డి, సత్యనారాయణ, అరుణ్ సింగ్, శ్రీను, శాంతారాం, యాదయ్య, భద్రయ్య, జగదీష్‌సింగ్, కృష్ణమూర్తి, రాంచందర్, సీఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భారతీనగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎంపి, ఎమ్మెల్యే, కార్పోరేటర్

రామచంద్రాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త: భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో జిహెచ్ఎంసి నిధులతో సిసి రోడ్లు, థీమ్ పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపనలు చేశారు. 1.75కోట్లతో సిసి రోడ్డు, 1.76 కోట్లతో థీమ్ పార్కులను చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డిలు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి శనివారం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే, కార్పోరేటర్‌లు మాట్లాడుతూ ఆకుపచ్చ నగరంఆ తీర్చిదిద్దడమే లక్ష్యంగా హరితహారం, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. సాంకేతిక హంగులతో థీమ్ పార్కులో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, అంఫిథియాటర్, గజిబో, సీటౌట్స్, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటపరికాలు, బిన్న ఆకారాల్లో చిన్న ఉడెన్ ర్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 48లక్షల సిడిపి నిధులతో నేతాజీ ఫంక్షన్ మాల్‌లో ఏసి హాల్, రీనవేషన్ పనులకు 23లక్షలతో సంకల్ప గ్రౌండ్, 11 లక్షలతో ఎఫ్ పార్క్ షెడ్ నిర్మాణం, 30 లక్షలతో మజీద్ దగ్గర పబ్లిక్ టాయిలెట్స్ తదితర పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాగమణి, ఎంఐజి బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, కుమార్, సంపత్ గౌడ్, సురేందర్, రఘు, నరేందర్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి వార్డు సభ్యులు తిలవాత్, మైనార్టీ నాయకులు అద్నాన్, సీనియర్ సిటిజన్స్ రాధకృష్ణ, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకట్‌రావు, బాగరిమనూర్డ, అనిత, లక్ష్మీ, స్వర్ణ, లత, బేబీ, మంజుల, లక్ష్మీ, యూత్ నాయకులు రాకేష్, టింకు, మని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావు సభకు మండల బిఆర్ఎస్ నాయకులు

అత్నూర్ నుంచి మంత్రి హరీష్‌రావు సభకు పయనమైన బిఆర్ఎస్ నాయకులు

న్యాల్‌కల్, అక్టోబరు 7, ప్రభాతవార్త: ఈ నెల 7వ తారీఖున నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో జరిగే రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఆయా గ్రామాలకు బిఆర్ఎస్ అధిష్టానం ఆర్టీసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది. బస్సు సౌకర్యం లేని గ్రామాల నాయకులు తమ సొంతంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో బిఆర్ఎస్‌కు సిఎం కేసిఆర్, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ జహీరాబాద్‌కు తరలివెళ్లారు. ఆయా గ్రామాల నుంచి నాయకులు జహీరాబాద్‌కు చేరుకునేలా మండల పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్ తగు ఏర్పాట్లు చేశారు.

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

కేస్వర్‌లో కొత్తచెరువు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నాగల్‌గిద్ద అక్టోరు 7, ప్రభాతవార్త: వ్యవసాయ రంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేశ్వర్ గ్రామ శివారులో 6కోట్ల 27లక్షల రూపాయలతో చేపడుతునన కొత్త చెరువు నిర్మాణానికి ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని రంగాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు మోతిబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మేత్రి పండరి వైస్ ఎంపిపి పండరి యాదవ్, సర్పంచ్‌లు అంజిరెడ్డి, హనుమవ్వ, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ భీమ్, డిఈ జలందర్, ఏఈ ప్రభు, నాయకులు నాగిశెట్టి పాటిల్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

-గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేసిన కౌన్సిలర్

గజ్వేల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరంలాంటిదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య పేర్కొన్నారు. శనివారం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇళ్ళు లేని ఖాళీ స్థలం ఉన్న నిరుపేదల కోసం సొంత ఇల్లు కట్టుకోవడానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు దశల వారీగా మంజూరు చేస్తామన్నారు. సిఎం కెసిఆర్ ఎక్కడా లేనివిధంగా గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఈ పథకం వరంలాంటిదని, ప్రతి ఒక్కరూ గృహలక్ష్మి పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కదుళ్ళ ఎల్లేశం, సీనియర్ నాయకులు కుర్రె మహేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, ప్రొద్దుటూరి శ్రీనివాస్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కాటు కళ్యాణ్ ముదిరాజ్, మైనార్టీ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి.నజీర్, రాచకొండ రమేష్, మచ్చ ప్రసాద్, కదుళ్ళ నరేష్, పెద్దోళ్ళ పోచయ్య, కదుళ్ళ పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో ఎంపికైన వారికి నియామకపత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే

జహీరాబాద్‌లో జాబ్ మేళా ప్రారంభం

జహీరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో బిబి పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. కార్యక్రమానికి బేవరేజ్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి దేవి ప్రసాద్, టిఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, టిఎస్ ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, టిస్ టిపిసి చైర్మన్ భిక్షపతి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులను 70కు పైగా కర్మాగారాల యాజమాన్యం ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన 250 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేశారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మున్సిపల్ మాజీ చైర్మన్లు మంకాల్ సుభాష్, తంజీం జడ్పీటిసి మోహన్‌రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, గుండప్ప తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ



ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రికార్డులను తనిఖీ చేస్తున్న సత్యనారాయణ

రామాయంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త ః విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని జిల్లా ఇంటర్ విద్యాశాఖ నోడల్ అధికారి సత్యనారాయణ చెప్పారు. శనివారం పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో గల పలు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లెక్చరర్లఉ పలు అంశాలపై అవగాహన కల్పించారు. త్వరలో ఇంగ్లీష్ లెక్చరర్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించుకోవాలని సూచించారు. జిల్లాలో 60 జూనియర్ కళాశాలలు ఉన్నాయని చెప్పారు. అందులో రామాయంపేట కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి జిల్లాకు కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. అనుభవం గల అధ్యాపకులచే విద్యాబోధన చేయించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, లెక్చరర్లు మల్లేశం, బాల ప్రకాష్, బాబురావు, బాలగౌడ్, అశోక్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, ఆంజనేయులు, సురేష్, శ్రీశైలం, యాదగిరి, మస్తాన్, శ్రీదేవి, మంగ పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో ముగ్గురికి పోలీసు కొలువులు

నిజాంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త ః నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన సంగు దుర్గయ్య, లక్ష్మి దంపతులకు ముగ్గురు కుమారులు. బుధవారం వెలువడిన పోలీస్ పరీక్షల్లో ముగ్గురు కుమారులు పోలీస్ కానిస్టేబుల్‌లుగా అర్హత సాధించారు. పెద్ద కుమారుడు సంగు శ్రావణ్ (టిఎస్ఎస్పి), సంగు ప్రశాంత్ (ఏఆర్), సంగు సందీప్ (టిఎస్ఎస్పి) కానిస్టేబుల్‌గా ఉద్యోగాలు సాధించారు. కూలిపనిచేసి ఎంతో కష్టపడి తమ కుమారులను చదివించగా ఒకేసారి ముగ్గురికి ఉద్యోగాలు రావడంతో తల్లి దండ్రుల ఆనందానికి అవధులు లేకుండా అయిపోయాయి. ఇలా ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు పోలీస్ఉద్యోగాలు సాధించడంపై గ్రామస్థులు సైతం వారిని అభినందించారు.

అందరి సహకారంతో ఏదుల్లాపూర్‌ను మరింత అభిశృద్ధి పరుస్తాం

-గ్రామ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు

శివ్వంపేట, అక్టోబర్7 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరి సహకారంతో ఏదుల్లాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మునుముందు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఏదుల్లాపూర్ గ్రామ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు అన్నారు. ఇటీవల కాలంలో చేపట్టిన పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రామానికి డబుల్ రోడ్డు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించడం జరిగింది. ఏదుల్లాపూర్ గ్రామ పంచాయితీని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయితీగా మార్చాలన్న లక్ష్యంతో సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధిలో కూడా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేవిధంగా కృషి చేస్తున్నట్లు సర్పంచి కీర్తన హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి పాండురంగం, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, బీసీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంతోష్‌కుమార్, మాజీ సర్పంచి సునందరెడ్డి, యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

టీఎస్ఎమ్మార్పీఎస్ ఛలో ఇందిరా పార్క్ కరపత్రం ఆవిష్కరణ

మెదక్ అర్బన్, అక్టోబర్7 ప్రభాతవార్త: ఛలో ఇందిరా పార్క్ కరపత్రాన్ని శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్‌లో టీఎస్ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో మిదిగలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. ఈ మేరకు రాజకీయ పార్టీలు డిక్లరేషన్ ప్రకటించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. ఎన్నికలకు ముందే రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందజేయాలని, హైదరాబాద్ జిల్లాకు భాగమతి జిల్లాగా నామకరణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు కొల్పుల స్వామి, ఎర్రోళ్ల సంజీవయ్య, ఎర్ర లింగం, జిల్లా అధ్యక్షులు గురుగుల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్డి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పిలుట్ల రాములు, ఉపాధ్యక్షులు రూపుల నర్సింలు, నాయకులు దుర్గాపతి, ఆయా మండలాల అధ్యక్షులు ఆనందాస్ మహేష్, చేవూరి సాయి బాబు, కటిగాళ్ల శంకర్, చిట్యాల సంతు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ళను వెంటనే అందించాలి

-మున్సిపల్ చైర్మన్‌తో లబ్ధిదారుల మొర

గజ్వేల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): గత ఏడు నెలల క్రితం డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కోసం లబ్ధిదారులను అధికారుల సమక్షంలో లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారని, ఇప్పటి వరకు లబ్ధిదారులకు ఇళ్ళను అందించకపోవడం ఏమిటని లబ్ధిదారులు శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళికి మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఏడు నెలలు గడిచినా ప్రభుత్వం ఇంత వరకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కేటాయించకపోవడం ఏమిటని విమర్శించారు. కొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ పడితే మరింత కాలయాపన అవుతుందని, లక్కీడ్రాలో వచ్చిన లబ్ధిదారులకు ఇళ్ళను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు చంద్రకళ, శిల్ప, రేణుక, బాలమణి, పుష్పలత, రేఖ, రాజేశ్వరి, పుష్ప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వం చేయూత

వర్గల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త): మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు అందజేస్తూ వారికి ప్రభుత్వం చేయూతనిస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని మీనాజిపేట గ్రామంలోని చెరువులో శనివారం ప్రతాప్‌రెడ్డి చేపపిల్లలను వదిలారు. జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, మత్స్యకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలన పంపిణి చేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

జ్యోతినగర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ

రామచంద్రాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జ్యోతినగర్ కాలనీలో శనివరం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. జ్యోతినగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్రమనికి కార్పోరేటర్ ముఖ్య అతిథిగా హజరై మహిళలకు చీరలను అందచేసి ముందస్తుగా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిటీ అధికారి జ్యోతి, యాదయ్య గౌడ్, ప్రమోద్ గౌడ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో దుకాణ షాపింగ్

దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త: నారాయణఖేడ్ మున్సిపాల్ పట్టణంలో నాబార్డు నిధులురూ.5 లక్షల సహాయంతో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా గ్రామ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ